Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




http://Epepar.telanganaveena.com | శుక్రవారం జూన్ 6 2025 | సంపుటి:2 | సంచి 250 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-



## స్థానిక ఎన్నికలకు
# కేబినేట్ ఆమోదం

- ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత
- ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి
- కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు

### నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ

**తెలంగాణవీణ హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలై ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ -మిగతా 2 లో







# పేదల జీవితాలను మార్చేశాం

- 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి

**తెలంగాణవీణ న్యూఢిల్లీ,**

పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం -మిగతా 2 లో





# ట్రంప్ X మస్క్..

### నిన్నటివరకు మిత్రులు.. నేడు విరోధులు

### 'బ్రేకప్'కు కారణమైన ట్యాక్స్ బ్రేక్ బిల్లు

**తెలంగాణవీణ హైదరాబాద్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య స్నేహబంధం చెడినట్టే కనిపిస్తున్నది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. డోజ్ బాధ్యతల నుంచి వైదొలగడానికి ముందే వీరిద్దరి మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయని నివేదికలు చెప్తున్నాయి. దానికి ప్రధానంగా ఐదు కారణాలు ఉన్నట్టు శ్వేతసౌధం వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**బిగ్ ట్యాక్స్ బ్రేక్ బిల్లు:** అమెరికన్లకు పన్ను తగ్గించేందుకు ఈ బిల్లును తీసుకొచ్చారు. ట్రంప్-మస్క్ మధ్య దూరానికి ఈ బిల్లే ప్రధాన కారణమని చెప్తున్నారు. ఈ బిల్లుతో ధనికులకు 4.5 లక్షల కోట్ల డాలర్ల మేర లబ్ధి చేకూరి, పేదలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు మరుగున పడుతాయని మస్క్ తప్పుబడుతున్నారు. ఇదో అసహ్యకరమైన బిల్లుగా ఆయన అభివర్ణించారు. రుణ పరిమితిని పెంచి అమెరికా -మిగతా 2 లో



# బడా బాబుల కోసం బీద రైతుల కడుపు కొడుతారా.?

- ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ రేవంత్
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ తప్పుపట్టినా బుద్ధి రాలేదు
- రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం
- రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

**తెలంగాణవీణ హైదరాబాద్**

బీద రైతుల కడుపుకొట్టి, బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారుచౌకగా కట్టబెట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిపోయింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనకు నచ్చిన బడాబాబుల -మిగతా 2 లో

## మావోయిస్టులకు మరో
# భారీ ఎదురుదెబ్బ

### ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి

- నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- నరసింహాచలం పై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన

**తెలంగాణవీణ రాయ్‌పూర్,**

మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ -మిగతా 2 లో



## ఎమ్మెల్యే మాగంటి
# గోపీనాథ్‌కు సీరియస్

- హుటాహుటిన ఏఐజీ ఆస్పత్రికి తరలింపు
- ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు

**తెలంగాణవీణ హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, -మిగతా 2 లో




## సుమోటోగా
# తొక్కిసలాట ఘటన

- స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
- ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
- బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ

**తెలంగాణవీణ బెంగళూరు,**

చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని




హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను -మిగతా 2 లో

# స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా.. పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ- ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ- కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

# బడా బాబుల కోసం బీద రైతుల కడుపు కొడుతారా.?

(మొదటి పేజి తరువాయి)

కోసం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ భూములను బలవంతంగా సేకరించే భాద్యతను సీఎం భుజాన వేసుకోవడంతో రైతులపై తరచుగా ప్రైవేటు వ్యక్తులు, పోలీసులు లాఠీలు ప్రయోగిస్తున్నారు అని మండిపడ్డారు. నిన్న జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ బౌన్సర్లతో పాటు పోలీసులు కూడా రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం. పాలమూరు బిడ్డను అని పదేపదే చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తన జిల్లాలోనే ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా స్పందించరా? పోలీసులు 12 గ్రామాల రైతులను కొట్టి, 40 మందిపై కేసులు పెట్టి, 12 మందిని రిమాండ్‌కి పంపించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతులను కొట్టించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమానిపై కానీ, బౌన్సర్లపై కానీ ఎందుకు కేసులు పెటలేదో చెప్పాలని రేవంత్ సర్కారుని ప్రశ్నిస్తున్నా? కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినాయి రేవంత్ రెడ్డి? లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన లంబాడా రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేంద్ర మానవ హక్కుల సంఘం, ఎస్సీ, ఎస్టీ కమిషన్ తప్పుపట్టినా బుద్ధి రాలేదు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో కూడా ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన రైతులను కొట్టారు. మీ రియల్ ఎస్టేట్ దందాలు పెంచుకోవడానికి 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ విషయంలో కూడా రైతులపై కేసులు పెట్టినవ్. మేము అధికారంలోకి వస్తే ఫార్మా సిటీ భూములు తిరిగిస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి తిరిగి అదే రైతులపై కేసులు పెట్టినవ్. జహీరాబాద్ న్యాలకల్ రైతులపై విచక్షణారహితంగా దాడి చేసి అక్రమ కేసులు పెట్టించినవ్. సూర్యాపేట జిల్లా చిలకలూరు గ్రామం రైతులు రుణమాఫీ కాలేదని ప్రశ్నిస్తే 42 మందిపై కేసులు పెట్టి పోలీస్ జులుం చూపించినవ్. ధాన్యం కోతలను ప్రశ్నించినందుకు నిర్మల్ జిల్లా ఏర్వచింతలో రైతులపై కేసులు పెట్టించినవ్. ఇంకా ఎన్ని రకాలుగా రైతులను గోసపెడుతావ్ రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ౖతులకు, ప్రజలకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదు కానీ, పెద్దలకు మాత్రం భూములను కట్టబెడుతవ్. రైతులను కొట్టు.. కమిషన్లు పట్టు అనే విధంగా సాగుతుంది నీ పాలన. తెలంగాణ రైతు లోకం తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదు. అరెస్ట్ చేసిన పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన 12 మంది రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

(మొదటి పేజి తరువాయి)

పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు- భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ

చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ- సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# సుమోటోగా తొక్కిసలాట ఘటన

(మొదటి పేజి తరువాయి)

అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు



ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ-సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

# పేదల జీవితాలను మార్చేశాం

(మొదటి పేజి తరువాయి)

నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# ట్రంప్ X మస్క్..

(మొదటి పేజి తరువాయి)

ఆర్థికాన్ని దివాలా తీయించేలా ఉన్న ఇలాంటి బిల్లుకు మద్దతిచ్చిన వారికి సిగ్గు ఉండాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కిల్ ది బిల్' అంటూ ట్వీట్ చేశారు. అయితే, ఎలక్ట్రిక్ కార్లకు రాయితీ తగ్గింపు అంశం బిల్లులో ఉండటం వల్లే మస్క్ దీన్ని వ్యతిరేకిస్తున్నారని ట్రంప్ వర్గం ఎదురుదాడికి దిగుతున్నది.

**ఆల్ట్‌మన్‌తో భేటీ:** మస్క్‌కు ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌కు మధ్య విభేదాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఓపెన్‌ఏఐకు చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీకి పోటీగా మస్క్ గ్రోక్‌ను తీసుకొచ్చారు. అయితే, తనను కాదని ఆల్ట్‌మన్‌తో ట్రంప్ ప్రైవేట్‌గా భేటీ కావడం మస్క్‌కు ఆగ్రహాన్ని తెప్పించింది.

**మస్క్‌పై పర్యవేక్షణ:** డోజ్‌లో సభ్యుడిగా ఉన్న కొత్తలో శ్వేతసౌధానికి తరచూ వచ్చే మస్క్.. ట్రంప్‌తో అభిప్రాయభేదాలు మొదలైన తర్వాత వైట్‌హౌస్‌కు రావడాన్ని తగ్గించారు. ఇదే విషయమై అధ్యక్షుడు సూచనలు చేసినా ఆయన వైఖరి మారలేదు. దీంతో మస్క్‌కు అప్పజెప్పిన బాధ్యతలను పర్యవేక్షించడానికి, తనకు వివరాలు ఇవ్వడానికి ట్రంప్ మరో అధికారిని నియమించారు. ఇది మస్క్‌కు ఆగ్రహాన్ని తెప్పించింది.

**పార్టీలోనూ వ్యతిరేకత:** ప్రభుత్వ వృథా ఖర్చు తగ్గింపునకు తొలుత మస్క్ ఇచ్చిన సూచనలను ట్రంప్ సహా పార్టీ సభ్యులు కూడా హర్షించారు. అయితే, రాజకీయ విషయాల్లోనూ మస్క్ జోక్యం చేసుకోవడం, నిబంధనలు కఠినతరం చేయడం అటు పార్టీలో, ఇటు ప్రజల్లోనూ విమర్శలను తీసుకొచ్చింది. దీంతో మస్క్ అధికారాలకు ట్రంప్ అనధికారికంగా కోత విధించారు. ఇదే సమయంలో డోజ్‌లో మస్క్ పదవీకాలం కూడా పూర్తైంది.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

(మొదటి పేజి తరువాయి)

పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు- సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు- పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

- ప్రథమ చికిత్స అందించిన వైద్యులు
- విశ్రాంతి తీసుకోవాలని సూచన
- పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు

తెలంగాణవీణ హైదరాబాద్

విరామం లేకుండా పనిచేయడం వల్ల రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో కండ్లు తిరిగి పడిపోయారు. వెంటనే సచివాలయంలోని వైద్యులు ఆమెకు ప్రాథమిక చికిత్స అందించారు. రెండ్రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు ఆమె దగ్గరకు వెళ్లి పరామర్శించారు. నియోజకవర్గంలో కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనటం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొగ్రాంలో పాల్గొన్న వెంటనే సచివాలయంలో జరిగే క్యాబినెట్ సమావేశానికి హాజరయ్యేందుకు అవసరమైన డేటాను అధికారుల నుంచి సేకరించే క్రమంలో ఆమె ఆహారం తీసుకోలేకపోయారు. దీనివల్లనే ఆమె స్వల్ప అస్వస్థతకు గురయ్యారని మంత్రి కార్యాలయ సిబ్బంది తెలిపారు. వైద్యులు, సీఎం సూచన మేరకు విశ్రాంతి తీసుకునేందుకు హైదరాబాద్‌లోని తన నివాసానికి మంత్రి వెళ్లిపోయారు. వరంగల్ ఈస్ట్ నియోజకవర్గవాసులు, జిల్లాకు చెందిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సురేఖ పేర్కొన్నారు. సరైన ఆహారం, విశ్రాంతి లేకపోవడం వల్లనే ఇలా జరిగిందని తెలిపారు. తన ఆరోగ్యం నిమిత్తం వాకబు చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811




## బీఎస్ఎఫ్ జవాన్‌ను కిడ్నాప్ చేసిన బంగ్లాదేశీయులు..



**తెలంగాణవీణ, కోల్‌కతా**

సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)కు చెందిన జవాన్‌ను బంగ్లాదేశీయులు కిడ్నాప్ చేశారు. ఆ దేశంలోకి తీసుకెళ్లి బంధించారు. ఇరు దేశాల సైనిక అధికారుల సమావేశం తర్వాత బీఎస్ఎఫ్ జవాన్‌ను అప్పగించారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం తెల్లవారుజామున సుతియార్‌లోని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) శిబిరం సమీపంలోని చాందిని చౌక్ ప్రాంతంలో బంగ్లాదేశీల చొరబాటును ఒక జవాన్ అడ్డుకున్నాడు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లోని చపాయ్ నవాబ్‌గంజ్ జిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు బీఎస్ఎఫ్ జవాన్‌ను కిడ్నాప్ చేశారు. బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలోకి తీసుకెళ్లి అరటి చెట్టుకు కట్టేసి బంధించారు.కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే బీఎస్ఎఫ్ అధికారులు అప్రమత్తమయ్యారు. బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ (బీజీబీ) అధికారులను సంప్రదించారు. ఫ్లాగ్ మీటింగ్ తర్వాత రెండు గంటల్లోనే ఆ జవాన్‌ను అప్పగించినట్లు బీఎస్ఎఫ్ అధికారి తెలిపారు. ఈ సంఘటనకు దారితీసిన కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో భద్రతా ప్రోటోకాల్‌ను బీఎస్ఎఫ్ సమీక్షిస్తున్నదని వెల్లడించారు.

## టూ వీలర్స్, కార్లు, మొబైల్ ఫోన్ల అమ్మకాలు తగ్గాయి:



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ**

దేశంలో టూ వీలర్లు, కార్లు, మొబైల్ ఫోన్ల అమ్మకాలు తగ్గినట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం కొంత మంది పెట్టుబడిదారులకు మాత్రమే పనిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కానీ తన పోస్టులో ప్రధాని మోదీ గురించి ఆయన ప్రస్తావన చేయలేదు. గణాంకాలు వాస్తవం చెబుతాయని హిందీ భాష పోస్టులో ఆయన రాశారు. గత ఏడాది ద్విచక్ర వాహనాల అమ్మకాలు 17 శాతం, కార్ల అమ్మకాలు 8.6 శాతం, మొబైల్ మార్కెట్ 7 శాతం పడిపోయినట్లు రాహుల్ తెలిపారు. మరో వైపు ఖర్చులు, రుణాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఇంటి అద్దె, ద్రవ్యోల్బణం, విద్యా ఖర్చులు.. అన్నీ భారం అవుతున్నట్లు ఆరోపించారు. ఇవి కేవలం గణాంకాలు కాదు అని, ఇవి వాస్తవాలు అని తెలిపారు. ఈ ఆర్థిక వత్తిడిలో సాధారణ పౌరుడు ఇబ్బందిపడుతున్నట్లు రాహుల్ తన పోస్టులో రాశారు.

## ఒక్కరోజే 564 మందికి పాజిటివ్ కరోనా వైరస్

5 నెలల చిన్నారి సహా ఏడుగురు మృతి




**తెలంగాణవీణ, న్యూఢిల్లీ**

గతకొన్ని రోజులుగా భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి విజృంభిస్తోంది. పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. తాజాగా గత 24 గంటల్లో 500కిపైగా కేసులు వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఈ ఏడాది కరోనా వైరస్ బారిన పడిన వారి సంఖ్య 5 వేలకు చేరువైంది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. బుధవారం ఉదయం 8 గంటల నుంచి గురువారం ఉదయం 8 గంటల వరకూ కొత్తగా 564 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. తాజా కేసులతో కలిపి ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,866కి పెరిగింది. అత్యధికంగా కేరళలో 1,487 కేసులు వెలుగు చూడగా.. ఢిల్లీలో 562, పశ్చిమ బెంగాల్‌లో 538, మహారాష్ట్రలో 526, గుజరాత్‌లో 508, కర్ణాటకలో 436, తమిళనాడులో 213 కేసులు నమోదయ్యాయి. గత 24 గంటల్లో ఏడు మరణాలు సంభవించాయి. ఢిల్లీలో 5 నెలల చిన్నారి సహా ఇద్దరు మరణించారు. కర్ణాటకలో ఇద్దరు, మహారాష్ట్రలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా వైరస్ కారణంగా మరణించిన వారి సంఖ్య 51కి పెరిగింది. ఇక ఈ ఏడాది ఇప్పటి వరకూ 3,955 మంది డిశ్చార్జ్ అయ్యారు.

## 48 గంటల్లో 21 సార్లు కంపించిన భూమి..

ప్రమాదం పొంచి ఉందా..?

**తెలంగాణవీణ, ఢిల్లీ-**



పొరుగుదేశం పాకిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. ఆ దేశంలో అతిపెద్ద నగరమైన కరాచీ లో 48 గంటల్లో ఏకంగా 20కిపైగా భూ ప్రకంపనలు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. ఆదివారం రాత్రి నుంచి 48 గంటల్లో దాదాపు 21సార్లు భూమి కంపించింది. ఈ ప్రకంపనల తీవ్రత రిక్టరు స్కేలుపై 2.1 నుంచి 3.6 మధ్య ఉన్నాయి.ఆదివారం రాత్రి 3.6 తీవ్రతతో సంభవించిన భూకంపం అత్యంత శక్తివంతమైందిగా అక్కడి అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనల ధాటికి మాలిర్ జిల్లా జైలు గోడ పాక్షికంగా కూలిపోయింది. దీంతో దాదాపు 216 మంది ఖైదీలు పరారయ్యారు. ఇలా కొన్ని గంటల వ్యవధిలోనే వరుసగా స్వల్ప స్థాయిలో భూమి కంపిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇది దేనికి సంకేతమో అంటూ ఆందోళన చెందుతున్నారు. రాబోయే రోజుల్లో ప్రమాదకరమైన భూకంపం వచ్చే అవకాశం ఉందేమోనని భయపడుతున్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదంటూ అక్కడి అధికారులు సూచిస్తున్నారు. అయితే, కొన్ని స్వతంత్ర సంస్థలు మాత్రం ప్రమాదం పొంచి ఉందంటూ హెచ్చరిస్తున్నాయి. మరోవైపు 48 గంటల్లోనే దాదాపు 21 సార్లు భూమి కంపించినప్పటికీ యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే, భారతదేశానికి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ మాత్రం ఆదివారం నుంచి కరాచీ ప్రాంతంలో ఎలాంటి భూకంప కార్యకలాపాలు నమోదు చేయలేదు. దీంతో పాక్ వ్యవస్థలపై పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## ఉగ్రవాదుల కోసం వేట..

-జమ్ము ప్రాంతంలోని 32 ప్రాంతాల్లో ఎన్ఐఏ అధికారుల సోదాలు




**తెలంగాణవీణ, ఢిల్లీ**

ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. దాడికి పాల్పడిన ఉగ్రమూకల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం జమ్ము అంతటా ఎన్ఐఏ అధికారులు విస్తృతంగా సోదాలు చేపడుతున్నారు. పుల్వామా, కుల్గాం, షోపియన్, బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోని 32 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పహల్గాం ఉగ్రదాడి మూలాలను కనిపెట్టడంపై ఫోకస్ పెట్టిన అధికారులు.. స్లీపర్ సెల్స్‌ను గుర్తించడమే లక్ష్యంగా దాడులు చేపడుతున్నారు.కాగా, ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పహల్గాంలోని మినిస్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. సమీపంలోని అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక బైసరాన్ వ్యాలీలోని పచ్చిక బైళ్లపై సేద తీరుతున్న పర్యాటకులపై దాడి చేసింది. వారి కుటుంబ సభ్యుల ముందే విచక్షణా రహితంగా కాల్చి చంపింది. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## ఇక హైదరాబాద్‌లోనే రఫేల్ తయారీ..

ఫ్రాన్స్ సంస్థతో టాటా కంపెనీ బిగ్ డీల్

**తెలంగాణవీణ, హైదరాబాద్**



మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో మరో కీలక ముందడుగు పడింది. భారత వైమానిక దళానికి వెన్నెముకగా నిలుస్తున్న రఫేల్ యుద్ధ విమానాలకు సంబంధించిన విడిభాగాల ఉత్పత్తి ఇకపై భారత్‌లోనే తయారు చేయనున్నారు. ఇందుకు హైదరాబాద్ కేంద్రంగా నిలవడం విశేషం. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్) మధ్య కీలక ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం ప్రకారం.. ఇకపై రఫేల్ యుద్ధవిమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్‌లోని టీఏఎస్ఎల్ లో తయారవుతాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్ వెలుపల తయారు కావడం ఇదే తొలిసారి. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ విడిభాగాల ఉత్పత్తిని ప్రారంభించాలని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లను సంస్థ వేగవంతం చేయనుంది. నెలకు రెండు ఫ్యూజ్‌లేజ్‌లను అందించనుంది. భారత రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెట్ సీఎండీ సుకరన్ సింగ్ తెలిపారు. మరోవైపు ఈ ఒప్పందంపై డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈఓ ఎరిక్ ట్రాపియర్ మాట్లాడుతూ.. 'భారత్‌లో మా ఉత్పత్తిని బలోపేతం చేయడంలో ఇది కీలక అడుగు. భారత రక్షణ రంగంలో మా సేవలను విస్తరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఈ నిర్ణయం రఫేల్ విస్తరణకు మరింత దోహదం చేస్తుంది. అంతేకాదు, నాణ్యమైన సేవలు అందిస్తూ.. సైనిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుంది' అని పేర్కొన్నారు.

## సాకేత్ కోర్టులో ఖైదీ దారుణ హత్య



**తెలంగాణవీణ, ఢిల్లీ**


దేశరాజధాని ఢిల్లీ లో దారుణ ఘటన చోటు చేసుకుంది. సాకేత్ కోర్టు లో ఓ ఖైదీని సహచర ఖైదీలు దారుణంగా హత్య చేశారు. విచారణ కోసం తీహార్ జైలు నుంచి ఖైదీలను పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. అక్కడ లాకప్‌లో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ ఘర్షణలో ఇద్దరు ఖైదీలు తోటి ఖైదీపై దాడి చేసి గొంతుకోశారు.లాకప్‌లోపల రెండు గ్రూపుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘర్షణలో అమన్ అనే ఖైదీ తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. అధికారులు వెంటనే అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అక్కడ మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను విచారిస్తున్నారు.




## భారత్‌తో శాంతిచర్చలకు యూఎస్ మధ్యవర్తిత్వం కావాలి

– పాక్ ప్రధాని

**తెలంగాణవీణ, ఢిల్లీ**




పెహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్ ఉగ్రవాద దాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత ఆర్మీ పాకిస్తాన్ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు తన గళాన్ని వినిపిస్తోంది. ఇప్పటికే పలు దేశాలు ఈ బృందాలు వెళ్లి ఉగ్రవాదంపై భారత వైఖరిని స్పష్టం చేశాయి. ఈ సందర్భంగా పలు దేశాలు భారత్‌కి మద్దతుగా నిలుస్తున్నాయి. ఈ తరుణంలో ఉగ్రవాదానికి కేంద్ర బిందువైన పాకిస్తాన్‌కి ఆందోళన మొదలైంది. ప్రపంచ దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలవడంతో.. పాకిస్తాన్ ప్రధాని భారత్‌తో సంప్రదింపులు జరిపేందుకు సిద్ధమయ్యారు. శాంతి చర్చల కోసం భారత్‌తో సంప్రదింపులు జరిపేందుకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా సహాయాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం పొరుగున్న భారత్‌తో తలెత్తిన ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్దేందుకు ట్రంప్ సహాయాన్ని కోరినట్లు, ఇరు దేశాల మధ్య సంప్రదింపులను సులభతరం చేయాలని అమెరికాను కోరినట్లు ఇస్లామాబాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో షెహబాజ్ అన్నారని మీడియా పేర్కొంది.

# మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**తెలంగాణవీణ, కరీంనగర్,**

డాక్టర్ కవ్వంపల్లి నేతృత్వంలో కాంగ్రెస్ పెద్దలను కలిసిన మాదిగ ఎమ్మెల్యేలు

మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ లకు వినతిపత్రాలు అందచేశారు. త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు చోటు కల్పించాలని మాదిగ సమాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఎమ్మెల్యేలు మందుల సామెల్ (తుంగతుర్తి),అద్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి),తోట లక్ష్మీకాంతరావు (జుక్కల్ ), కాలె .యాదయ్య(చేవెళ్ల) ఢిల్లీ లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ను విడివిడిగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు స్థానాల్లో భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు చేపట్టారని, ఈ మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారమే కాకుండా సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మాదిగలు 33 లక్షల మంది ఉన్నారని, తాజా లెక్కల ప్రకారం ఆ సంఖ్య రెట్టింపైన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ లెక్కన మాదిగలకుమంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. మంత్రివర్గ విస్తరణలో తమకు న్యాయం జరుగుతుందని మాదిగలు ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించేలా చూడాలని వారు కోరారు. మాకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరుతుందని, 30 సంవత్సరాలుగా నానుతూ వచ్చిన ఎస్సీ వర్గీకరణ సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘంతోపాటు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ అధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుచేసి వేగంగా న్యాయంచేశారని, అలాగే మంత్రివర్గ విస్తరణలోనూ మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.



## మానేరు పర్యావరణ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**తెలంగాణవీణ, కరీంనగర్,**

పర్యావరణంలో మౌలిక అంశాలైన గాలి, నీరు, నేల ప్లాస్టిక్ సంచుల కాలుష్యంతో జీవుల మనుగకు ముప్పు ఏర్పడుతుందని పూర్వకాలం ఉపయోగించిన బట్ట లేదా , జానపనార సంచులను పర్యావరణ పరిరక్షణ కొరకు మనమందరం వాడాలని మానేరు పర్యావరణ సమితి అధ్యక్షులు తోట లక్ష్మణ రావు అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం స్థానిక వైశ్య భవనం లో గన్ని బ్యాగులను ప్రదర్శించి ఆయన మాట్లాడుతూ పలుచని ప్లాస్టిక్ సంచులు పీడనం మరియు ushno-gratha ల వద్ద చెరిగిపోయి సూక్ష్మ కణాలుగా గాలిలోనికి వెదజల్ల బడి భూతపాన్ని పెంచుతాయి కలుషితమైన ఈగాలిని పీల్చడం వలన శ్వాశకోశ వ్యాదులు నాడిమండల వ్యాధులకు దారి తీస్తాయి ప్లాస్టిక్ కణాలు గాలినుండి భూమికి చేరి పచ్చని పంటపొలాలలోని జీవసారం నశించి పంటదిగుబడులు తగ్గిపోతాయి. కలుషితమైన నీటిని త్రాగి సున్నితమైన జీవజాతులు అంతరించిపోతాయాని అన్నారు. సంస్థ సహ అధ్యక్షులు పెద్ది లక్ష్మి నారాయణ మాట్లాడుతూ అథి తులకు శుభకర్యాలలో గన్ని బ్యాగులనే బహుమతిగా ఇవ్వాలని అన్నారు సంచులను పంచారు. వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్ పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కన్న కృష్ణ, సామ నారాయణ,పెద్ది రామన్న, కొమురవెల్లి వెంకటేశం, నలుమాచు సుదర్శన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నేతల కృషి



**తెలంగాణవీణ, కుత్బుల్లాపూర్,**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కన్వీనర్ ఎస్. మల్లారెడ్డి ఆదేశాల ప్రకారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు యం.ఎస్. వాసు, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శాంపూర్ విజయేందర్ రెడ్డి, డివిజన్ బీజేపీ కంటెస్టడ్ కార్పొరేటర్ శ్రీమతి కళ్యాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. వాసు మాట్లాడుతూ, "మోడీ మాతృమూర్తి పేరిట ఒక మొక్కను నాటండి, ఆ మొక్కను సంరక్షించండి"అంటూ ఇచ్చిన పిలుపు మేరకు తలా ఒక మొక్కను నాటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, భవిష్యత్ తరాలకు హరిత ప్రపంచాన్ని అందించేందుకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**– జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**

**– పంజుగుల గ్రామ రెవెన్యూ సదస్సు లో ఆకస్మిక తనిఖీ**

**తెలంగాణవీణ, కల్వకుర్తి,**

కల్వకుర్తి మండలం లోని పంజుగుల గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును గురువారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు.. గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను స్వయంగా సందర్శించి, అక్కడ వచ్చిన ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అర్జీదారులతో ముఖాముఖిగా చర్చలు జరిపిన కలెక్టర్, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను సవివరంగా తెలుసుకొని, తక్షణమే పరిష్కరించాల్సిన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సు లో ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయో, అవి ఆన్‌లైన్‌లో నమోదు అవుతున్నాయా?, అనే అంశాలపై అధికారులను ప్రశ్నించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియలో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రసీదులు ఇవ్వాలని, సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సదస్సుల హెల్ప్ డెస్క్ లను, నమోదు పత్రాలను, విభజన విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, సమస్యల ప్రకారంగా దరఖాస్తులను వర్గీకరించి, పక్కాగా రికార్డులు తయారుచేయాలని సూచించారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని చెప్పారు. జూన్ 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భూములపై సమస్యలు ఉన్న ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకొని, తమ అర్జీలను సమర్పించాలని ఆయన సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూసే ప్రజలందరూ హాజరై, భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు, ఏదైనా సమస్య పరిష్కారానికి నిబంధనలు అనుమతించని పక్షంలో, దాని కారణాన్ని దరఖాస్తుదారుడికి స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూసుకోవాలని ఆదేశించారు రెవెన్యూ సదస్సుల అనంతరం క్షేత్రస్థాయిలో విచారణ అవసరం ఉండే సమస్యలపైనా నిశితంగా దృష్టి పెట్టాలని, వివరాల నమోదు సరిగ్గా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## సంపాదకీయం

# నోరు విప్పని ట్రంప్!

జూన్ ఒకటవ తేదీన రష్యాపై ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడి గురించి ఐదవ తేదీన ఇది రాసిన సమయానికి కూడా అమెరికా అధిపత డ్రోనాల్డ్ ట్రంప్ నోరు విప్పలేదు.ఇదొక ప్రపంచ వింత అనుకోవచ్చు. అయితే ట్రంపేమీ చెప్పలేదా అంటే నాలుగవ తేదీన తన సామాజిక మాధ్యమం ట్రూత్ ద్వారా స్పందించాడు. అది రేడియో లాంటిదే మనం వినటం తప్ప అడగటానికి ఉండదు.ఇంతకీ ట్రంప్ చెప్పిందేమిటి ! ఉక్రెయిన్ మీద ప్రతీకారం తీర్చుకుంటామని పుతిన్ గట్టిగా స్పష్టం చేశాడట. ఇన్ని రోజుల తరువాత ట్రంప్ వెల్లడించాల్సినంత గొప్ప రహస్యమా ఇది. దాడి జరిగిన మరుక్షణం నుంచి ప్రపంచమంతా అనుకుంటున్నదే. ఎప్పుడు, ఎలా అన్నది తెలియదు. ఈ ఉదంతం అనేక ప్రశ్నలను ముందుకు తెచ్చింది. పద్దెనిమిది నెలల పాటు పథకాన్ని రూపొందించామని జెలెన్‌స్కీ చెప్పాడు. సరే, రష్యా గ్రహించలేక పోయింది, అంతకంటే గొప్ప నిఘా తమది అని చెప్పుకొనే సిఐఏ ఎందుకు పసిగట్టలేక పోయినట్టు? దాడి గురించి ఉక్రెయిన్ మాకు ముందుగా చెప్పలేదని అధ్యక్ష భవనం చెప్పింది. అంటే జెలెన్‌స్కీ అమెరికాను నమ్మటం లేదని, ఇతర ఐరోపా దేశాలన్నీ కలసి అమెరికాను పక్కన పెట్టి ఈ దాడికి పథకం వేశాయని అనుకోవాలి. అంటే ట్రంప్‌ను పిచ్చిపుల్లయ్యను చేసినట్లే! ఉక్రెయిన్ దాడి ప్రపంచ మిలిటరీ వ్యూహాల్లో కొత్త ఎత్తుగడలకు తెరతీసిందని చెప్పవచ్చు.ఇప్పటికే పలుచోట్ల డ్రోన్‌ల దాడులు జరుగుతున్నప్పటికీ జూన్ ఒకటిన రష్యా మీద జరిగినదాడి కొత్త మలుపు తిప్పింది. రక్షణ చర్యలను సమీక్షించు కోవాల్సిన అగత్యాన్ని తెచ్చిపెట్టింది. పెద్ద క్షిపణులు, విమానాలే కాదు చిన్న చిన్నడ్రోన్లు కూడా ఎంతటి నష్టాన్ని కలిగిం చగలవో స్పష్టమైంది. ప్రత్యర్థి చిన్నవాడని నిర్లక్ష్యం చేయకూడదన్నది పెద్ద గుణపాఠం. తాడిని తన్నేవాడుంటే వాడిని తలదన్నేవాడుంటాడన్నది లోకోక్తి. రష్యాకూ అదే వర్తిస్తుంది. అలా అనుకుంటే పెరల్ హార్బర్ మీద రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ దాడిని అమెరికా పసిగట్టలేకపోయింది. ఇప్పుడు రష్యా పొందిన నష్టం కంటే అది చాలా పెద్దది. అంతెందుకు చీమచిటుక్కుమంటే పసిగట్టే అమెరికా ఎంబసీల రహస్య వర్తమానాలను జూలియన్ అసాంజే బృందం లక్షలాది ఫైళ్లను బయటపెట్టటాన్ని అమెరికా నివారించలేకపోయింది. గాజా చుట్టూ ఎత్తైన ఇనుప కంచె, దాని మీద 24 గంటలూ నిఘా కెమెరాలు, సెన్సర్లు ఉన్నప్పటికీ హమాస్ సాయుధులు దాన్ని ఒకచోట బుల్డోజర్లతో కూల్చివేసి ఇజ్రాయిల్ గడ్డ మీద ప్రవేశించి కాల్పులు జరిపి అనేక మందిని హతమార్చిన ఉదంతం ఎలా జరిగిందన్నది ఇప్పటికీ బయటిలోకానికి తెలియదు.దానికి ప్రతిగా వేలాది మందిని చంపటం, గాజాను సర్వనాశనం చేయటం తప్ప హమాస్ సాయుధులను ఇజ్రాయిల్ పట్టుకోలేకపోయింది. మనదేశం అణుపరీక్ష చేసి లోకానికి తెలియచేసేంతవరకు అమెరికా పసిగట్టలేకపోయిన సంగతి వేరే చెప్పనవసరం లేదు. బుధవారం నాడు పుతిన్‌తో గంటకు పైగా సంభాషించినట్లు, మాటలు మంచిగా నడిచినట్లు ట్రంప్ చెప్పాడు. అయితే తమ సంభాషణ తక్షణమే శాంతికి దోహదం చేసేదిగా లేదని కూడా అన్నాడు. మరి సంభాషణలో కనిపించిన మంచేమిటి ? మరోవైపున ఉక్రెయిన్ మరిన్ని ఆయుధాల తయారీ, కొనుగోలుకు అవసరమైన నిధులు ఇస్తామని ఐరోపా మిత్రదేశాలన్నీ నిర్ణయించినట్లు వార్తలు, దాని మీద ట్రంప్ ఎందుకు మాట్లాడనట్లు? రష్యా తమ నగరాలపై వైమానిక, క్షిపణి దాడులు చేస్తే తట్టుకునేందుకు అవసరమైన రక్షణ వ్యవస్థలు అంటే పేట్రియాట్ లేదా అలాంటివి కావాలని బ్రసెల్స్‌లో సమావేశమైన నాటో ప్రతినిధులను జెలెన్‌స్కీ కోరాడు. తమకు తక్షణమే 46 బిలియన్ డాలర్లు కావాలని గతంలో విన్నవించుకున్నాడు. రోజుకు మూడు వందల డ్రోన్ల చొప్పున రష్యా ప్రయోగిస్తోందని, ఈ ఏడాది చివరివరకు ప్రయోగించే నిల్వలు దాని దగ్గర ఉన్నాయని బ్రిటన్ రక్షణ మంత్రి జాన్ హీలే అన్నాడు. ఉక్రెయిన్ దాడితో రష్యా బల హీనతలు వెల్లడైనందున శాంతి చర్చల్లో దానికి బేరమాడే శక్తి తగ్గిందని ఇలా రకరకాల విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇవన్నీ కాక్షేపానికి బాగాపనికి వస్తాయి తప్ప వాస్తవ పరిస్థితిని పెద్దగా ప్రభావితం చేసేవి కాదు. అమెరికాను పక్కన పెట్టి నిజంగా ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌ను ఎగదోస్తే అది తాత్కాలికం, అమెరికాను హెచ్చరించేందుకే తప్ప దాన్ని పూర్తిగా విస్మరించే స్థితిలో ఐరోపా లేదు. ట్రంప్, ఇతర అమెరికా నేతలు మాట్లాడిన మాటలు ఐరోపా సమాఖ్య నేతలను ఇరు కున పెట్టాయి. ట్రంప్ స్పందన తర్వాతే పుతిన్ కార్యాచరణ ఉంటుందని కొందరు చెప్పారు. అప్పటి వరకు ఆగేంత అ మాయకంగా రష్యన్లు ఉండరు. మౌనం ఒక ఎత్తుగడ మాత్రమే, ఏ రూపంలో ప్రతి దాడులుంటాయో, వాటిని జెలెన్‌స్కీ అనేకంటే అతగాడి వెనుక ఉండి ఎగదోస్తున్న నాటో దేశాలు ఎలా ఎదుర్కొంటాయన్నదే ఆసక్తి కలిగించే అంశం!

# చిలుకానగర్ అన్ని బస్తీలలో మౌలిక సదుపాయాలకు పెద్ద పీఠ




-కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ ఉప్పల్....**
చిలుకనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల డిఈ . వెన్నెల గౌడ్, ఎఈ.రాధికతో 36 లక్షలతో బీరప్ప గడ్డలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా , పనుల్లో నాణ్యత పాటించాలని నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా బస్తీ వాసులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని బీరప్ప గడ్డ సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో బస్తీ వాసులకి కొత్త సీసీ రోడ్డు అందుబాటులోకి తెచ్చే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బస్తీలను కూడా కాలనీలకు సమానంగా అభివృద్ధి చేస్తున్నామని చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాణాల నారాయణరెడ్డి, మార్కా శీను, , గణేష్, పెట్టాల శీను,శ్యామ్,బాలు, బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోకొండ జగన్ కార్యదర్శి పిట్టల రామచందర్, వారి అసోసియేషన్ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత ప్రపంచం కోసం పిలుపు

**తెలంగాణవీణ,భద్రాద్రి కొత్తగూడెం...**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కొత్తగూడెం ఏరియాలో,జిఎం.. కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జి.ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ముగింపు పలుకుదాం"అనే నినాదంతో ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సింగరేణి సంస్థ వనమహోత్సవం కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, వాతావరణ సమతుల్యతకు తోడ్పడుతుందని ఆయన వివరించారు. ప్రతి ఉద్యోగి తమ వ్యక్తిగత బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలు కాలుష్యం మరియు భూతాపం నుండి ఉపశమనం పొందాలంటే పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవశ్యకతను తెలియజేశారు. "చుక్క – చుక్క కలిస్తేనే సముద్రం అవుతుంది" అన్నట్లుగా, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే మన భావి తరాలు క్షేమంగా ఉంటారని, దీనికి అందరూ సహకరించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ఈ సంవత్సరంలో వన మహోత్సవంలో భాగంగా 85 హెక్టార్లలో మూడున్నర లక్షలకు పైగా మొక్కలను నాటుతున్నామని, తద్వారా వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్‌ను తగ్గించి ఆక్సిజన్ శాతాన్ని పెంచడంలో ఇది సహాయపడుతుందని జి.ఎం. పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ




ఎన్. బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఏరియాలలో భూగర్భ జలాలను పెంచడంలో భాగంగా "నీటి బిందువు జలసింధు" అనే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా దాదాపు 60కి పైగా చెరువుల నిర్మాణం చేయాలని నిర్దేశించగా, కొత్తగూడెం ఏరియాకు 8 చెరువులను నిర్మించాలని ఆదేశించారని వివరించారు. సత్తుపల్లిలో నాలుగు, కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో నాలుగు చెరువుల నిర్మాణానికి స్థలాలను పరిశీలించి, పనులు చేపట్టామని తెలియజేశారు.సంస్థ ఛైర్మన్ గారి ఆదేశాల మేరకు ఉద్యోగులందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని, ముఖ్యంగా ఒక్కసారి వాడి పారేసే వస్తువులు మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తగ్గించాలని జి.ఎం. కోరారు. బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు మరియు ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా కాగితపు వస్తువులను వాడాలని, ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని తగ్గించి స్టీల్ బాటిళ్లను ఉపయోగించాలని, పదార్థాలను నిల్వ ఉంచడానికి ప్లాస్టిక్ డబ్బాలకు బదులుగా గాజు లేదా స్టీల్ డబ్బాలను వాడాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.వక్తలు మాట్లాడిన అనంతరం, ఏరియా ఎన్విరాన్మెంట్ ఇంచార్జ్ శ్రీ టి. సత్యనారాయణ జి.ఎం. కార్యాలయ ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం, పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుటలో భాగంగా ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు జి.ఎం. గారు జ్యూట్ బ్యాగులను అందజేశారు.అదేవిధంగా, కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో సంబంధిత అధికారులు ఆయా గనుల ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జి.ఎం. తో పాటు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి. బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి. వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారుల సంఘం ట్రెజరర్ వై.వి. రావు, ఎస్.ఓ.టు జి.ఎం. జి.వి. కోటిరెడ్డి, ఏ.జి.ఎం. (ఫైనాన్స్) కె. హన సుమలత, ఏరియా ఎన్విరాన్మెంట్ ఇంచార్జ్ టి. సత్యనారాయణ, డి.జి.ఎం. (ఐ.ఈ.డి.) ఎన్. యోహన్, మేనేజర్ క్వాలిటీ శ్ర మదన్ మోహన్, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ బి. మాధవ్, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్యా, జి.ఎం. ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు కె. సౌజన్య, సి.హెచ్. సాగర్, ఇతర శాఖాధిపతులు, అధికారులు, జి.ఎం. కార్యాలయ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, కాంట్రాక్ట్ వర్కర్లు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ

**తెలంగాణ వీణ,నరసింహుల పేట...**
నరసింహుల పేట మండలం పడమటి గూడెం గ్రామంలోని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య అధ్యక్షతన డోర్నకల్ నియోజకవర్గశాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కృషి మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ సూచన మేరకు మానుకోట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజ కవర్గంలో ప్రజల వద్దకే పాలన అనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరి ఇంటి దగ్గరికి వెళ్లి పరిపాలన అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కార్యకర్తలు కూడా అందుకు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఇప్పటికే గ్రామాన్ని మరింత అభివృద్ధి మార్చడంలో శాసనసభ్యులు కీలకమైన పాత్ర వహించారని. రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు ఇతర కార్యక్రమాల అభివృద్ధిలో ప్రజా ప్రభుత్వం దూసుకెళ్తుందని వారు తెలిపారు. పడమటి గూడెం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కీలక



పాత్ర వహిస్తామని సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎంపీటీసీ వార్డు సభ్యులు మహిపాల్ రెడ్డి ప్రతాప్ రెడ్డి విజయపాల్ రెడ్డి కమలాకర్ రెడ్డి చిర్రా ఉపేందర్ గౌడ్ చిర్ర మధు గౌడ్ చిర్ర రాములు గౌడ్ జక్కి మురళి గౌడ్ షేక్ బషీర్ మామిడి యాకయ్య బత్యం యాకయ్య జక్కుల రాజాలు తెప్ప యాకయ్య దాసరాజు కనకాచారి అనిల్ కుమార్ యాదవ్ కొండ ఉప్పలయ్య జక్కుల రాజాలు నవీన్ రెడ్డి సందీప్ మధు నాగరాజు ప్రభాకర్ యాకన్న వెంకన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు....

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి



**తెలంగాణ వీణ/ చేగుంట**





మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామ శివారులో బైపాస్ జంక్షన్లో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెగుళ్ల యాదగిరి మంజుల దంపతులు టీవీఎస్ ఎక్సెల్ పై సంగారెడ్డి లో జరిగే విందుకు వెళుతుండగా బులోరా వాహనం వారిని ఢీకొట్టడంతో భార్యాభర్తలు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. రెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నా యీ మృతి చెందిన యాదగిరి మంజుల మృతదేహాలను తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# స్టేట్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో సత్తా చాటిన బాక్సింగ్ విజేతలకు అభినందనలు



**తెలంగాణ వీణ/తార్నాక:**
తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొ జయశంకర్ స్టేడియంలో గత కొంత కాలంగా దాసాజి విజయభాస్కర్ బాక్సింగ్ అకాడమీ ఆధ్వర్యంలో అవినాష్ కోచ్ బాక్సింగ్లో శిక్షణ ఇస్తున్నారు. లాలాపేటకు చెందిన పలువురు బాక్సింగ్ క్రీడాకారులు ఇటీవల మంచిర్యాలలో జరిగిన టైసన్ కప్ తెలంగాణ స్టేట్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. ఇందులో పి. కార్తీక్, స్టాలీన్, రోహన్, ధీరజ్లు గోల్డ్ మెడల్స్ సాధించగా ధనుష్ సిల్వర్ మెడల్, లక్కీ, విప్లవ్ల బ్రాంజ్ మెడలు సాధించారు. జీహెచ్ఎంసీ సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా మారెడుపల్లి గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో బాక్సింగ్ విజేతలైన క్రీడాకాలను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్రెడ్డి, జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ అధికారులు ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటిన

జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్




**తెలంగాణ వీణ/నాచారం:**
అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు జూన్ 5 నుండి ఆగష్టు 15 వరకు ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటి, దాన్ని పరిరక్షిస్తూ, పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో పార్టీ ఆదేశాల మేరకు నేను సైతం ఒక మొక్కను నాటిన...

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి జువ్వాడి కృష్ణారావు

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**తెలంగాణ వీణ,జగిత్యాల...**

ఇబ్రహీంపట్నం మండలం, అమ్మకపేట గ్రామంలో జరిగిన భూభారతి గ్రామ సభలో మండల రెవెన్యూ అధికారులతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూభారతి" కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో భూమి రికార్డుల నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతుందని అన్నారు.కొత్తగా రూపొందించిన 'భూభారతి' వ్యవస్థ ధరణిలో ఉన్న లోపాలను సరిదిద్ది, రైతులకు పూర్తి భద్రతను, పారదర్శకతను అందిస్తుంది. ప్రతి రైతుకు తమ భూమిపై పూర్తి హక్కులు ఉండేలా, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ వ్యవస్థను తీర్చిదిద్దినారు. భూభారతి ద్వారా శాశ్వత.పరిష్కారం.లభిస్తుంది.అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పూదరి నర్సాగౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ భాస్కర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు

## భూభారతి లో రెవెన్యూ సమస్యల పరిష్కారం భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి




**తెలంగాణవీణ,భువనగిరి...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను భువనగిరి,మండల పరిధిలో స్థానిక తహసీల్దార్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా తహసీల్దార్ అంజిరెడ్డి మాట్లాడుతూ,భువనగిరి మండలం లోని అనాజ్ పూర్,లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో రైతుల నుండి, 5దరఖాస్తు లు వచ్చాయని, అదే విధంగా కునూర్ గ్రామం లో 8దరఖాస్తు లు వచ్చాయని,మరియు ముస్తాలపల్లి,గ్రామం నుండి 10,దరఖాస్తు లు వచ్చాయని తెలిపారు.భూ భారతి లో రైతుల, నుండి స్వీకరించిన దరఖాస్తు లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,సాధ్య మైనంతవరకు సమస్యలను పరిష్కారం చేయడం జరుగు తుందని అన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులకు మరియు,సామాన్య పేద ప్రజలకు మేలు చేకూరె విధంగా, పథకాలను తీసుకొని వస్తుందని అన్నారు. అర్హులైన, ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఎవ్వరు కూడ అధైర్య పడకుండ నేరుగా వచ్చి,తమ సమస్యలను నా దృష్టికి, తీసుకొని రావాలని,వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దారును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ వీణ,జగిత్యాల...**

ఇబ్రహీంపట్నం మండలంలో ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన తహసీల్దారును (ఎమ్మార్వో) కాంగ్రెస్ నాయకులు వారి కార్యాలయంలో సాలువాతో ఘనంగా సత్కరించారు. ముఖ్యంగా ధరణి వల్ల నష్టపోయిన రైతులపై దృష్టి సారించాలని కోరారు.ధరణి పోర్టల్ లో వచ్చిన పొరపాట్లు, భూముల డేటాలో గందరగోళం కారణంగా పలువురు రైతులకు భూభారతి చట్టం ద్వారా ధరణి బాధితులకు న్యాయం జరగాలి అని ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు దేశెట్టి జీవన్, పుప్పాల నాగేశ్, తేలు నాగేశ్ లు ఉన్నారు

# భూఖండానికి జల గండం

**తెలంగాణ వీణ,హైదరాబాద్:**

వేసవి కాలమనగానే అందరికీ మండుటెండలే గుర్తుకు వస్తాయి. అందుకు భిన్నంగా భారత్‌లో ఈ వేసవి కాలంలో ఎండల తీవ్రత కాస్త తగ్గింది. నైరుతి పవనాలు ముందుగానే రావడంతో..తీవ్రమైన వడగాల్పుల నుంచి ఇండియా కాస్త ఉపశమనం పొందింది. మరోవైపు ప్రపంచంలో భిన్న వాతావరణ పరిస్థితులు తలెత్తాయి. అంతకంతకు ఎండల తీవ్రత పెరిగి..గ్రీన్ హౌజ్ ఎఫెక్ట్‌తో మంచు పర్వతాలు, హిమఖండాలు కొవ్వొత్తిలా కరిగిపోతున్నాయి.ధృవ ప్రాంతాలైన అంటార్కిటికా, ఆర్కిటిక్ ప్రాంతాల్లో ఇటీవల శాస్త్రవేత్తలు పరిశోధన చేపట్టి కీలక విషయాలు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా పలు మంచు ఖండాలను పరిశీలించి పలు వాస్తవాలను వెలుగులోకి తెచ్చారు. ఇప్పటికే 2 డిగ్రీల సెల్సియస్ వద్ద హిమానీనదం నీరుగా మారిపోయిందని, దీనిని వెంటనే నివారించే ప్రయాత్నాలు ముమ్మరం చేయాలని, లేకపోతే పెను విధ్వంసం పొంచి ఉందని భూగోళ నిపుణులు హెచ్చరించారు. గతంలో అంచనా వేసిన దానికంటే గ్లోబల్ వార్మింగ్ మరింత సున్నితంగా ఉందని వెల్లడించారు. ప్రపంచం 2.7 డిగ్రీల సెల్సియస్ లకు మించి వేడెక్కుతుంటే ప్రస్తుత హిమానీనదం 24% మాత్రమే మిగిలి ఉందని జర్నల్, సైన్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఓ తాజా అధ్యయనం పేర్కొంది. ఈ విపత్తుత్కర పరిస్థితులకు అంటార్కిటికా, గ్రీన్లాండ్ చుట్టూ ఉన్న మంచు పర్వతాలు అధికంగా



ప్రభావిత మైవుతున్నాయని పేర్కొంది. ఈ పరిణామాలను నియంత్రించాలంటే గ్లోబెల్ వార్మింగ్‌ను 1.5 సెల్సియస్ డిగ్రీలకు మించి ఉండకూడదని, అందుకు ప్రపంచ దేశాలు ఐక్యంగా వాతావరణ రక్షణకు నడుంబిగించాలని, దీంతో 54శాతం హిమానీనదం రక్షించపడుతోందని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.గ్లోబెల్ వార్మింగ్‌తో ఇండియాలోని హిందుకుస్ రేంజ్‌లోని మంచు పర్వతాలు కూడా ప్రభావితమవుతున్నాయి. అధిక ఉష్ణాగ్రతల కారణంగా.. 2020 సంవత్సరంలో అధికశాతంలో మంచు కరిగిపోయి.. 25శాతమే హిమనీనదం మిగిలి ఉందని.. ఇటీవలి ఖాట్మండుకు చెందిన ఐసిమోడ్ పరిశోధన అధ్యయనం పేర్కొంది. ఎవరెస్టు పర్వతంపై ఉన్న హిమనీనదం కూడా నెమ్మదిగా కరిగిపోతుందని, ఇదే ఇలాగే కొనసాగితే..భవిష్యత్‌లో ఎవరెస్టు శిఖరం కుశించే ప్రమాదం ఉందని నేపాల్ దేశం ఆందోళన వ్యక్తం చేస్తుంది.అంతేకాకుండా యూరోపియన్‌లోని ఆల్ఫ్, కెనడాలోని రాఖీ, ఐస్లాండ్‌లోని పలు మంచు పర్వతాలు కూడా కరిగిపోతున్నాయి. ఆయ పర్వతాల శ్రేణిలో కూడా 10-15శాతం మాత్రమే మంచు ఉందని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్‌తో ఈ మంచు విపరీతంగా కరిగిపోతుందన్నారు. 2024లో వెనిజులా, హంబోల్ట్ ప్రాంతాల్లో అనుకున్న దానికంటే ఎక్కువనే మంచు పర్వతాలను కోల్పోయయ్యాని, 2022లో జర్మనీ ఐదు హిమానీనదాలలో ఒకదాన్ని కోల్పోగా, స్లోవేనియా కొన్ని దశాబ్దాల క్రితం దాని చివరి నిజమైన హిమానీనదం కోల్పోయిందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన ఐక్యరాజ్యసమితి.. మొట్టమొదటి గ్లోబల్ యుఎన్ సమావేశం శుక్రవారం తజికిస్తాన్‌లోని దుషన్‌బేలో నిర్వహించింది. ఈ సమావేశానికి 50 కి పైగా దేశాల అధికారులు హాజరైయ్యారు. రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యంతో హిమపర్వతాలపై పెను ప్రభావం పడుతుందని, అధిక ఉష్ణోగతల కారణంగా శరవేగంగా మంచు పర్వతాలు కరిగిపోతున్నాయని యూఎన్‌వో ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే హిమనీనదాన్ని సంరక్షించుకోవాలని, గ్లోబెల్ వార్మింగ్‌ను 1.5శాతానికి పరిమితం చేయాలని ప్రపంచదేశాలకు పిలుపునిచ్చింది. ఈ పరిణామంపై ప్రపంచ దేశాలు మేలుకోకపోతే ఆర్కిటిక్ నుండి అండీస్ వరకు, ఆల్ప్స్ నుండి హిమాలయాల వరకు మంచు పర్వతాలు కరిగిపోయి..భూ ఖండం జలసమాధి కాబోతుందని హెచ్చరించింది.

# కనీస ఏర్పాట్లు లేకుండా ఎలా నిర్వహిస్తారు?

**-సన్మానం చేయాలనుకుంది ఎవరు?**
**-స్టేడియం గేట్లన్నీ తెరిచారా?**
**-బెంగళూరు తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు ఆగ్రహం**
**-సుమోటోగా విచారణ**
**-10వ తేదీకల్లా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశాలు**
**-సరిగా సన్నద్ధం కాలేకపోయామని అంగీకరించిన ప్రభుత్వం**




**తెలంగాణ వీణ,బెంగళూరు:**

బెంగళూరు తొక్కిసలాట ఘటనపై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 11మంది మృతికి దారి తీసిన ఈ ఘటనను కర్నాటక హైకోర్టు సుమోటోగా తీసుకుని గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. కనీస ఏర్పాట్లు లేకుండా ఇంత భారీ స్థాయి కార్యక్రమాలను ఎలా నిర్వహిస్తారని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే సమగ్రంగా ఎందుకు భద్రతా చర్యలు తీసుకోలేదంటూ చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు.ఈ సందర్భంగా స్టేడియానికి గల 21 గేట్లు తెరిచారా అని కోర్టు ప్రశ్నించింది. అసలు క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు?. సన్మానం చేయాలనుకుంది ఆర్సీబీనా? కర్నాటక అసోసియేషనా? లేక ప్రభుత్వమా? అంటూ అడ్వకేట్ జనరల్‌కు న్యాయవాది సూటిగా పలు ప్రశ్నలు వేశారు. ఈ విషాదానికి దారి తీసిన కారణాలను వివరించాలని కోరారు. ఈ ఘటన జరగకుండా నివారించడానికి తీసుకున్న చర్యలేమిటి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసేందుకు తీసుకోబోయే చర్యలేమిటి అని ప్రశ్నించింది. ఇంత ప్రాణ నష్టం జరిగిన ఈ ఘటనలో వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారన్నారు. ఈ నెల 10లోగా అన్ని వివరాలతో కూడిన నివేదిక అందచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.ఆర్‌సీబీ, క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలపై ఎఫ్ఐఆర్ భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 105, 125(1), (2), 132, 121-1, 190 కింద ఆర్‌సీబీ, కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్‌ఏపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నేరపూరితమైన నిర్లక్ష్యం, నేరపూరితమైన హత్య సహా పలు తీవ్రమైన అభియోగాలను మోపారు. ఎ.కె.గిరీష్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కబ్బన్‌పార్క్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలైంది.అసహజ మరణాలుగా నివేదికలు తొక్కిసలాటకు సంబంధించి బెంగళూరు నగర పోలీసులు ఎలాంటి ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయలేదు. అందుకు బదులుగా విడివిడిగా అసహజ మరణాలుగా పేర్కొంటూ 11 యూడీఆర్ (అసహజ మృతి నివేదిక)లను దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదైతే 24గంటల్లోగా దాన్ని సంబంధిత న్యాయస్థానానికి తెలియచేయాల్సి వుంటుంది. ఆ కేసులోని తదుపరి పరిణామాలన్నింటినీ ఎప్పటికప్పుడు కోర్టుకు వివరించాల్సి వుంటుంది. అదే అసహజ మృతి నివేదిక కేసులో అయితే ఎలాంటి క్రిమినల్ దర్యాప్తు వుండదు, ఆ పరిధిలోని తహసీల్దార్ ఆ దర్యాప్తును చూసుకుంటారు.అభ్యర్ధన మేరకే క్రికెట్ ఫ్రాంచైజ్ నుంచి వచ్చిన అభ్యర్ధనల మేరకే ఈ కార్యక్రమాన్నినిర్వహించామని కాంగ్రెస్ ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర సిద్ధరామయ్య తెలిపారు. దీనికి అనుకూలంగా బీజేపీ కూడా ట్వీట్ చేసిందన్నారు. పరిస్థితిని అంచనా వేయమని పోలీసులను కోరామని, తొలుత వారు విజయోత్సవ ప్రదర్శనకు అనుమతి ఇవ్వలేదని, తర్వాత స్టేడియంలో నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చారన్నారు.ఆరుగురు మినహా తొక్కిసలాటలో మొత్తంగా 47మందిగాయపడగా వారిలో ఆరుగురు మినహా మిగిలినవారు ఆస్పత్రుల నుంచి డిశ్చార్జీ అయ్యారని అధికారులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఆ ఆరుగురు ఇంకా చికిత్స తీసుకుంటున్నారని డాక్టర్లు తెలిపారు.కొత్త మార్గదర్శకాలు భవిష్యత్తులో ఇలాంటి మెగా ఈవెంట్లను నిర్వహించడానికి కొన్ని పద్దతులు, విధి విధానాలను రూపొందించనున్నట్టు కర్నాటక ప్రభుత్వం తెలిపింది. హోంమంత్రి పరమేశ్వర గురువారం మాట్లాడుతూ పెద్ద ఎత్తున జరిగే ఇటువంటి ఉత్సవాలు, సభల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు అనుసరించాల్సిన పద్దతులు, మార్గదర్శకాలు రూపొందిస్తామన్నారు. గుణపాఠం నేర్చుకోవాలి ఇలాంటి వైఫల్యాలు, విపత్కర పరిస్థితులు, పర్యవసానాల నుంచి మనం కచ్చితంగా గుణపాఠం నేర్చుకోవాల్సి వుందని కర్నాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు శవాలపై ఎన్ని రాజకీయాలు చేసినా, ఆ చిన్నారులను చూస్తుంటే మనస్సు కలిచివేస్తోందని, వారి బాధ నాకు కనిపిస్తోందని అన్నారు.మరింత సమన్వయం వుంటే నిజమే, తప్పు జరిగింది, మరింత మెరుగైన ప్రణాళికతో, మరింత సమన్వయంతో ముందుకెళ్ళి వుంటే ఈ విషాద ఘటనను నివారించి వుండగలిగేవారమనిమంత్రి ప్రియాంకఖర్గే వ్యాఖ్యానించారు. ఎంతలా కృషి చేసినా, లక్షల్లోని ఆ జనాలను కంట్రోల్ చేయలేకపోయామని అన్నారు.రికార్డు స్థాయిలో 9.66లక్షల మంది ప్రయాణికులు తొక్కిసలాటజరిగిన రోజు రికార్డు స్థాయిలో మెట్రో రైళ్ళలో 9.66లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారని బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీఎంఆర్‌సీఎల్) తెలిపింది. రద్దీని తట్టుకునేందుకు గానూ క్యూఆర్ కోడ్ టిక్కెట్లను, స్మార్ట్ కార్డులను, టోకెన్లను వేటినీ స్కానింగ్ చేయకుండానే లోపలకు వెళ్ళే:దుకు అనుమతించింది. దీన్ని బట్టి చూస్తే నమోదైన వారి కన్నా ప్రయాణికుల సంఖ్య ఇంకా ఎక్కువే వుండొచ్చునని భావిస్తున్నారు. సరిగా సన్నద్ధం కాలేకపోయాం కోర్టులో అంగీకరించిన రాష్ట్రప్రభుత్వం అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నప్పటికీ ఊహించని రీతిలో జనాలు రావడంతో తొక్కిసలాట జరిగిందని అడ్వకేట్ జనరల్ తెలిపారు. ఈ ఘటనపై చేపట్టిన చర్యలను, ప్రభుత్వానికి సంబంధించిన వివరాలను కోర్టుకు అడ్వకేట్ జనరల్ వివరించారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. అయినా దాదాపు రెండున్నర లక్షలకు పైగా వచ్చిన జనాలను నియంత్రించడంలో విఫలమయ్యామని ప్రభుత్వం అంగీకరించింది. తొక్కిసలాట ఘటనపై విచారణకు ఆదేశించామని, 15 రోజుల్లోగా కోర్టుకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈదర్యాప్తును సిఐడికి అప్పగించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దర్యాప్తు కూలంకషంగా, స్వతంత్రంగా జరిగేందుకు వీలుగా సీఐడీలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తామని తెలిపింది.ఫస్ట్ ఎయిడ్ కూడా అందలేదు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందుగా తాము దాదాపుగా నాలుగు గంటలు వేచి వుండాల్సి వచ్చిందని ఈ తొక్కిసలాటలో మరణించిన 15ఏండ్ల బాలిక దివ్యాన్షి కుటుంబం తెలిపింది. అధికారులు వచ్చారు, చూశారు, వెళ్ళారు, కానీ సరైన సాయం అందించలేదు. చివరకు సరిగ్గా ప్రాథమిక చికిత్స కూడా అందలేదని బాలిక తండ్రి వాపోయారు. పోలీసుల నుంచి ఎలాంటి సాయం లేకుండానే తన కూతురిని ఆటోలో తీసుకెళ్లాల్సి వచ్చిందని చెప్పారు.

# బిజినెస్

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు..




**తెలంగాణవీణ, బిజినెస్**

బుధవారం లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు గురువారం కూడా అదే ధోరణిలో కదలాడుతున్నాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాల నేపథ్యంలో గురువారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు, హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్ల కారణంగా లాభాల్లోకి వచ్చాయి. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడం కూడా కలిసి వచ్చింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో పయనిస్తున్నాయిబుధవారం ముగింపు (80, 998)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 190 పాయింట్లతో మొదలైన సెన్సెక్స్ కాసేపు లాభనష్టాలతో దోబూచులాడింది. ఆ తర్వాత లాభాల్లోకి ప్రవేశించింది. ఒక దశలో 460 పాయింట్లకు పైగా లాభపడింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో 316 పాయింట్ల లాభంతో 81, 315 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 97 పాయింట్ల లాభంతో 24, 718 వద్ద కదలాడుతోంది. అమెరికా మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఆసియా మార్కెట్లు ప్రస్తుతం మిశ్రమంగా కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో ఎటర్నల్, ఎస్‌జేవీఎన్, యూనో మిండా, గ్లెన్‌మార్క్ షేర్లు లాభాల్లో ముగిశాయి. హడ్కో, ఐఈఎక్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఫెడరల్ బ్యాంక్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 281 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 51 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.91గా ఉంది.

## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు..
## తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే

**తెలంగాణవీణ, బిజినెస్**

సిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్



ధరపై రూ.10 మేర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,02,100లుగా ఉంది.

**ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,13,100లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,180 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,910లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,100 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,330, 22 క్యారెట్ల ధర రూ.91,060 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,02,100లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,100లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100 లుగా ఉంది.

## మూడు రోజులు బ్యాంకులు బంద్..?
## ఆన్‌లైన్ సేవల పరిస్థితి ఏంటి?

**తెలంగాణవీణ, బిజినెస్**

మీకు కూడా బ్యాంకింగ్ సంబంధిత పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈద్-ఉల్-అజా (బక్రీద్) 2025 సందర్భంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో బ్యాంకులు మూసి ఉండనున్నాయి. దీనితో పాటు, ఆదివారం సెలవుతో సహా మొత్తం మూడు రోజులు అనేక ప్రాంతాల్లో బ్యాంకుల సెలవు ఉంటుంది. ఈ సమాచారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) బ్యాంక్ సెలవు క్యాలెండర్‌లో సమాచారం ఉంది. మీ నగరంలో రేపు కూడా బ్యాంకులు మూసివేయబడతాయో లేదో తెలుసుకుందాం.

**బ్యాంకులు ఎప్పుడు, ఎక్కడ మూసి ఉంటాయి?**

-6 జూన్ 2025, శుక్రవారం: బక్రీద్ సందర్భంగా




తిరువనంతపురం, కొచ్చిలో బ్యాంకులకు సెలవు.

-7 జూన్ 2025, శనివారం: అహ్మదాబాద్, గ్యాంగ్‌టక్, ఇటానగర్, కొచ్చి, తిరువనంతపురం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాలలో బక్రీద్ సెలవు వర్తిస్తుంది. ఈ ఐదు నగరాల్లో బ్యాంకులు తెరిచి ఉంటాయి ఎందుకంటే ఈ నెలలో మొదటి శనివారం, ఆ రోజు సెలవు లేదు.


-8 జూన్ 2025, ఆదివారం: దేశవ్యాప్తంగా ఆదివారం సాధారణ సెలవు ఉంటుంది. అందుకే అన్ని బ్యాంకులు మూసి ఉంటాయి.

## ఇండియా టెస్ట్ సిరీస్ లో భారీ మార్పులు!

**-కాలుష్యం కారణంగా మారనున్న వేదికలు!**

**తెలంగాణవీణ, క్రీడలు :**

భారతదేశం నవంబర్‌లో దక్షిణాఫ్రికాతో ఆడనున్న రెండు వరుసల సిరీస్‌కు సంబంధించి కీలక మార్పు జరిగింది. మొదట ఢిల్లీలో జరగాల్సిన తొలి టెస్ట్ మ్యాచ్‌ను గాలి కాలుష్యం కారణంగా దృష్టిలో పెట్టుకుని కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌కు మార్చే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. నవంబర్ 14 నుండి 18 వరకు జరిగే ఈ టెస్ట్ మ్యాచ్ సమయంలో ఢిల్లీలో తీవ్రంగా వాయు కాలుష్యం ఉండే ప్రమాదం ఉంది, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ప్రతి ఏడాది దీపావళి సమయంలో ఢిల్లీలో పటాకుల వల్ల గాలి నాణ్యత క్షీణించడం, వాతావరణంలో మురికి మబ్బులు ఏర్పడటం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో BCCI ముందుగానే జాగ్రత్త తీసుకుంటూ వేదిక మార్పుపై సీరియస్‌గా ఆలోచిస్తోంది. BCCI అధికారికంగా ప్రకటించినప్పటికీ, టైమ్స్ ఆఫ్



ఇండియా నివేదిక ప్రకారం బోర్డు ఇప్పటికే వేదిక మార్పు ప్రణాళికను సిద్ధం చేసింది. ఇదే సమయంలో జరిగేటట్లు నిర్ధారించేందుకు, ముందుగా కోల్‌కతాలో జరగాల్సిన ఇండియా vs వెస్టిండీస్ రెండో టెస్ట్ మ్యాచ్‌ను ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో అక్టోబర్ 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్టు చూపుతుంది. గతంలో 2017లో శ్రీలంకతో జరిగిన టెస్ట్ సందర్భంగా, ఢిల్లీలో తీవ్రమైన కాలుష్యం కారణంగా శ్రీలంక మహిళలు బౌలింగ్ ఎదుర్కొన్న సందర్భం జరగడంతో, ఆరోగ్యాన్ని బీసీసీఐ అత్యంత ప్రాముఖ్యతతో తీసుకుంటోంది. వైద్య నిపుణుల ప్రకారం, అధిక కాలుష్య స్థాయిలు ఉన్న వాతావరణంలో బహిరంగంగా శారీరక శ్రమ చేయడం వలన తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు రాని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, ఆరోగ్యం విషయంలో సంశయాలెక్కగా ఉన్న ఢిల్లీ వేదికను మార్చి తులనాత్మకంగా ఆరోగ్యకరమైన వాతావరణం కోల్‌కతాను ఎంపిక చేయడం సరైన నిర్ణయంగా చెబుతున్నారు. క్రికెట్ ప్రేమికులకు నిరాశ కలిగించినా, పరీక్ష శ్రేయస్సే మొదట అన్న నాణ్యత ప్రమాణాలను బీసీసీఐ పాటించడంలో ఈ చర్య స్పష్టంగా కనిపించింది.

## జట్టుకోసం ఏం చేయాలో తెలిసింది..
## వచ్చే సీజన్ ఫైనల్లో ఆడాలని ఉంది ..!

**తెలంగాణవీణ, క్రీడలు :**

కొత్త ఛాంపియన్ అవతరించడంతో ఐపీఎల్ 18వ సీజన్ జూన్ 3న ముగిసింది. కానీ, అద్భుత బ్యాటింగ్‌తో అలరించిన కొందరు కుర్రాళ్లు ఆటను మరోసారి చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు. అందులో వైభవ్ సూర్యవంశీ పేరు కచ్చితంగా ఉంటుంది. 35 బంతుల్లోనే శతకంతో.. ఈలీగ్ చరిత్రను తిరగరాసిన ఈ కుర్రాడి విధ్వంసం మాత్రం ఇప్పటికీ అభిమానుల కళ్లముందు మెదులుతోంది. 14 ఏళ్ల వయసులోనే రికార్డు సెంచరీతో అందర్ని ఆశ్చర్యపరిచిన వైభవ్.. ఇకపై టీమిండియా జెర్సీతో చెలరేగనున్నాడు. అండర్ 19 జట్టుకు ఎంపికైన ఈ చిచ్చరపిడుగు వచ్చే ఐపీఎల్ సీజన్‌లో తన ఆట డబుల్



డోస్‌లో ఉంటుందని తెలిపాడు. 'ఐపీఎల్‌లో ఆడాలనేది ప్రతి క్రికెటర్ కల. తొలి సీజన్ నాకు ఎంతో సానుకూలంగా సాగింది. వచ్చే సీజన్‌లో జట్టు కోసం నేను ఏం చేయాల్సి ఉంటుందో తెలుసుకున్నాను. ఈసారి నేను చేసిన పొరపాట్లను వచ్చే ఏడాది చేయకుండా జాగ్రత్తపడుతాను. 18 సీజన్‌లో చెలరేగిన దానికి రెండింతలుగా 19వ ఎడిషన్‌లో నా విధ్వంసం ఉంటుంది. అంతేకాదు మా జట్టు 2026లో ఫైనల్ ఆడాలని నేను బలంగా కోరుకుంటున్నా. కాబట్టి.. అందుకు తగ్గట్టుగా నా బ్యాటింగ్‌కు మరిన్ని మెరుగులు దిద్దుకుంటున్నా' అని వైభవ్ తెలిపాడు. పన్నెండు ఏళ్లకే రంజీల్లో అరంగేట్రం చేసిన వైభవ్‌ను మెగా వేలలో రాజస్థాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. రూ.1.5 కోట్లకు రాజస్థాన్ శిబిరంలో చేరిన ఈ కుర్రాడు తన బ్యాటింగ్‌ను సానబెట్టుకున్నాడు. కెప్టెన్ సంజూ శాంసన్ గాయపడడంతో లక్నోతో మ్యాచ్‌లో వైభవ్‌కు ఓపెనర్‌గా అవకాశం వచ్చింది. తొలి పోరులోనే 35 పరుగులతో ఆకట్టుకున్న ఈ చిచ్చరపిడుగు.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో గర్జించాడు.

# స్పోర్ట్స్

## మాటలు రావడం లేదు..

**తొక్కిసలాట ఘటనపై కోహ్లీ స్పందన**




**తెలంగాణవీణ, క్రీడలు :**

పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ సైతం విషాద ఘటనపై స్పందించారు. ఈ మేరకు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'మాటలు రావడం లేదు. తీవ్ర మనోవేదనకు గురయ్యాను' అంటూ పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు ఈ విషాద ఘటనపై ఆర్‌సీబీ యాజమాన్యం సైతం అధికారిక ప్రకటన విడుదల చేసింది. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేసింది. ప్రతి ఒక్కరి భద్రత, శ్రేయస్సే మాకు అత్యంత ముఖ్యం అని పేర్కొంది.




# అనార్కలిలో నాయికగా ఆషికరంగనాథ్?

**తెలంగాణవీణ, సినిమా :**
'నా సామిరంగ' చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేసింది కన్నడ భామ ఆషికరంగనాథ్. తొలి ప్రయత్నంలోనే యువతరానికి బాగా చేరువైంది. ప్రస్తుతం ఈ భామ చిరంజీవి 'విశ్వంభర'లో కీలక పాత్రలో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ అమ్మడు రవితేజతో జోడీకట్టబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' ఆగస్ట్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నారు రవితేజ.'అనార్కలి' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వరుసగా మాస్, యాక్షన్ సినిమాలు చేస్తున్నారు రవితేజ. చాలా విరామం తర్వాత ఆయన ఓ కుటుంబ కథా చిత్రంలో నటిస్తుండటం విశేషం. ఈ వారమే సినిమా లాంఛనంగా ప్రారంభంకానుంది. ఇందులో కథానాయికగా ఆషికా రంగనాథ్‌ను ఖరా రు చేశారని తెలిసింది. తొలుత కయాదు లోహర్‌ను నాయికగా అనుకున్నారు. అయితే ఆమె డేట్స్ ఖాళీగా లేకపోవడంతో ఆషికా రంగనాథ్‌ను ఓకే చేశారని అం టున్నారు. మరో నాయికగా కేతికశర్మ నటించనుంది. ఈ చిత్రాన్ని వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలన్నది మేకర్స్ ప్లాన్‌గా చెబుతున్నారు.



# ఓటీటీలోకి వచ్చేసిన దుల్కర్ సల్మాన్ 'ఒక యముడి ప్రేమకథ'

**తెలంగాణవీణ, సినిమా :**
తెలుగులో సీతారామం, లక్కీ భాస్కర్ వంటి వరుస బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు దుల్కర్ సల్మాన్ . వచ్చింది మలయాళం నుంచే అయిన తెలుగులో మినిమం గ్యారంటీ హీరోలా మారిపోయాడు ఈ కుర్రహీరో. అయితే దుల్కర్ నటించిన మరో మలయాళ చిత్రం తాజాగా తెలుగులో ఓటీటీలోకి వచ్చేసింది. దుల్కర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఒరు యమండన్ ప్రేమకథ'. సంయుక్త మీనన్ కథానాయికగా నటించింది. ఈ సినిమాను తాజాగా తెలుగులో తీసుకువచ్చింది భవాని మీడియా. ఆహా ఓటీటీ వేదికగా ఈ సినిమాను 'ఒక యముడి ప్రేమకథ' పేరుతో విడుదల చేసింది. ఈ సినిమా ప్రస్తుతం ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ చిత్రం జాన్ అలియాస్ లల్లూ (దుల్కర్ సల్మాన్) అనే పెయింటర్ కథ. జాన్ ప్రేమ వివాహం చేసుకోవాలని కలలు కంటాడు. ఒకరోజు వార్తాపత్రికలో దియా (నిఖిలా విమల్) అనే అమ్మాయి ఫోటో చూసి, ఆమెను ఇష్టపడతాడు. తన స్నేహితులతో కలిసి ఎంత ప్రయత్నించినా దియా ఆచూకీ దొరకదు. అయితే కొంతకాలం తర్వాత, దియా హత్యకు గురైందని జాన్‌కు తెలుస్తుంది. దీంతో హంతకులపై ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ తర్వాత ఏం జరిగింది? అసలు దియాను హత్య చేసిందెవరు? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

# నన్ను ఇష్టపడని వారు కూడా ఇప్పుడు నాకు మెసేజ్‌లు చేస్తున్నారు..

## లైఫ్‌లో మర్చిపోనంటున్న శ్రుతిహాసన్

**తెలంగాణవీణ, సినిమా :**
అందాల భామ శ్రుతీహాసన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది. రీసెంట్ డేస్ లో వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ హిట్స్ అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. కెరీర్ బిగినింగ్ లో సక్సెస్ కోసం ఎంతగానో ఎదురుచూసిన శ్రుతిహాసన్ ఆతర్వాత వరుసగా విజయాలను అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కు అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు తమిళ్ సినిమాల్లో హీరోయిన్ గా రాణిస్తుంది శ్రుతిహాసన్. మొన్నామధ్య హిందీలోనూ ట్రై చేసింది.. కానీ అక్కడ లక్ కలిసి రాలేదు. దాంతో ఇప్పుడు తెలుగు. తమిళ్ సినిమాల పైనే ఎక్కువ దృష్టిపెడుతుంది ఈ చిన్నది. ఇటీవలే ప్రభాస్ హీరోగా నటించిన సలార్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఇప్పుడు సలార్ 2లో నటిస్తుంది.శ్రుతి కేవలం నటిగానే కాదు సింగర్ గాను తన ప్రతిభ చాటుకుంటుంది. ప్రైవేట్ ఆల్బమ్స్ చేస్తూనే ఛాన్స్ దొరికినప్పుడల్లా సినిమాల్లోనూ పాడుతుంది. మొన్నామధ్య నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలోనూ ఓ పాట పాడింది శ్రుతి. రీసెంట్ గా కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాలోనూ ఓ పాటను ఆలపించింది ఈ అమ్మడు. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్, శింబూ ప్రధాన పాత్రలో నటించిన థగ్ లైఫ్ సినిమా ఈ రోజే( జూన్ 5)న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో శ్రుతి ఓ పాట ఆలపించింది. ఈ సాంగ్ గురించి ఆమె మాట్లాడుతూ..నా జీవితకాలంలో ఎన్నో పాటలు పాడాను.. ప్రేక్షకులను నా సాంగ్స్ ను ఎంజాయ్ చేశారు.. కానీ ఎప్పుడు ఇంత రెస్పాన్స్ రాలేదు. థగ్ లైఫ్ సినిమాలో నేను పాడిన పాటకు మంచి స్పందన వస్తుంది. నన్ను ఇష్టపడని వారు కూడా ఇప్పుడు నాకు మెసేజ్ లు చేస్తున్నారు. నాన్న సినిమాలో పాట పాడటం నాకు జీవితంలో మర్చిపోలేని అనుభవం. ఇలాంటి అదృష్టం ఎంతమంది కూతుర్లకు వస్తుందో నాకు తెలియదు..






# మరోసారి థియేటర్స్‌లోకి కల్ట్ క్లాసిక్ అందాల రాక్షసి..

**తెలంగాణవీణ, సినిమా :**
ఈ మధ్యకాలంలో సినిమా ఇండస్ట్రీలో రీ రిలీజ్‌ల హడావిడి ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా మన టాలీవుడ్ లో ఇప్పటికే ఎన్నో సినిమాలు రీ రిలీజ్ అయ్యి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్టార్ హీరోల బర్త్ డేలకు, స్పెషల్ డేలకు ఆ హీరోల పాత సూపర్ హిట్ సినిమాలను రీ రిలీజ్ చేసి ప్రేక్షకులను మరోసారి ఆకట్టుకుంటున్నారు నిర్మాతలు. ఇప్పటికే స్టార్ హీరోల సినిమాలన్నీ రీ రిలీజ్ అయ్యి భారీ కలెక్షన్స్ కూడా రాబట్టాయి. హిట్ అయినా సినిమాలే కాదు ఫ్లాప్ సినిమాలు కూడా ఇప్పటికే రీ రిలీజ్ అయ్యి మంచి కలెక్షన్స్ సొంతం చేసుకున్నాయి. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్ ఇలా స్టార్ హీరోల పాత సినిమాలు విడుదలై థియేటర్స్ లో మరోసారి దుమ్మురేపాయి.ఇక ఇప్పుడు ఓ క్లాసిక్ మూవీ ప్రేక్షకుల ముందుకు మరోసారి రాబోతుంది.. ఆ సినిమా ఎదో కాదు అందాల రాక్షసి. ఈ సినిమాతో ముద్దుగుమ్మ లావణ్య త్రిపాఠీ హీరోయిన్ గా పరిచయం అయ్యింది. అలాగే రాహుల్ రవీంద్రన్, నవీన్ చంద్ర కూడా టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. హనురాఘవపూడి దర్శకత్వం వహించిన మొదటి సినిమా ఇది. ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సినిమా విడుదలైన సమయంలో మిక్స్ టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత మెల్లగా హిట్ టాక్ అందుకుంది. అందాల రాక్షసి సినిమాలోని పాటలు ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. ఇప్పటికీ ఈ సినిమా సాంగ్స్ వినిపిస్తూ ఉంటాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు అందాల రాక్షసి సినిమా మరోసారి థియేటర్స్ లో ప్రేక్షకులను అలరించడానికి వస్తుంది. జూన్ 13న అందాల రాక్షసి సినిమాను విడుదల చేయనున్నారు. ఈ అందమైన ప్రేమకథను మరోసారి థియేటర్స్ లో చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written